


www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

సోమవారం | 14 | సెప్టెంబర్ | 2026 | పేజీలు: 08


## సెల్ఫీ వీడియో విత్ మట్టి గణపతి

### పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

### మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభం



**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడంతో పాటు మట్టి వినాయక విగ్రహాల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు "సెల్ఫీ వీడియో విత్ మట్టి వినాయకుడు" కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలతో తయారు చేసిన ..మిగతా 2లో

# రేషన్ బియ్యం పక్కదారి!



**భూపాలపల్లి కేంద్రంగా యథేచ్ఛగా దందా?**

**కిలోకు రూ.15-16 చొప్పున కొనుగోళ్లు.. రాత్రికిరాత్రే జిల్లా దాటింపు**

**ప్రజల నుంచి మధ్యవర్తులు.. వారి నుంచి అక్రమ వ్యాపారులు?**

**విజిలెన్స్, పోలీసుల దాడులు చేస్తున్నా ఆగని అక్రమ రవాణా**

**భూపాలపల్లి, అక్షిత ప్రతినిధి:** పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యం పక్కదారి పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో రేషన్ బియ్యాన్ని కొందరు మధ్యవర్తులు లబ్ధిదారుల నుంచి కిలోకు రూ.15--16 చొప్పున కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలా సేకరించిన బియ్యాన్ని ఒకచోట భారీగా డంప్ చేసి, రాత్రి వేళల్లో వాహనాల ద్వారా జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారనే సమాచారం చర్చనీయాంశంగా మారింది.

**జిల్లా కేంద్రం నుంచే దందా?**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనే కొందరు వ్యక్తులు రేషన్ బియ్యం కొనుగోళ్లకు తెరతీసినట్లు స్థానికులు చెబుతున్నారు. పేదల నుంచి తక్కువ ధరకు బియ్యం సేకరించే మధ్యవర్తులు.. ఆ బియ్యాన్ని మరింత ఎక్కువ ధరకు అక్రమ వ్యాపారులకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బియ్యం పెద్ద మొత్తంలో ఒకచోట చేర్చిన అనంతరం రాత్రివేళల్లో రహస్యంగా తరలిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ..మిగతా 2లో

## నాలుగేళ్లుగా మట్టి విగ్రహాలతో పూజలు

### పకృతి... పర్యావరణ పరిరక్షణ

### అవంతీపురంలో 3 చోట్ల మట్టి గణపయ్యలు




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామ శ్రీఛత్రపతి శివాజీ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత నాలుగేళ్లుగా ప్రకృతి, పర్యావరణంపై ప్రేమతో మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కమిటీ సభ్యులు లింగంపల్లి రవి, పొడిశెట్టి వీరయ్యల స్ఫూర్తితో ఈసారి గ్రామంలో మూడు ప్రాంతాల్లో మట్టి గణపయ్య విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించేందుకు గ్రామస్థులు ముందుకు రావడం ..మిగతా 2లో

## ప్రశాంతంగా... భక్తిశ్రద్ధలతో పూజిద్దాం

### మండపం ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు సూచనలు...!

### గణేష్ ఉత్సవాలపై సీపీ కీలక సూచనలు....!





**నిజామాబాద్, అక్షిత బ్యూరో:** వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ప్రభుత్వం, పోలీస్ శాఖ సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని నిజామాబాద్ సీపీ సాయి చైతన్య, సూచించారు. గణేష్ విగ్రహం ప్రతిష్ఠించిన రోజు నుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు శాంతియుత వాతావరణాన్ని కాపాడుతూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలని స్పష్టం చేశారు. గణేష్ మండపం ఏర్పాటు చేసే ప్రదేశంలో ట్రాఫిక్‌కు, పాదచారులకు, సమీప నివాసితులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రహదారులను పూర్తిగా ఆక్రమించే విధంగా మండపాలు ఏర్పాటు చేయరాదని, అత్యవసర వాహనాల ..మిగతా 2లో

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



## రేషన్ బియ్యం పక్కదారి!

**మొదటి పేజీ తరువాయి...**

పూర్తిస్థాయిలో దృష్టి సారించకపోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**పట్టుబడుతున్నా.. ఆగని అక్రమ వ్యాపారం**

ఓ వైపు విజిలెన్స్, సివిల్ సప్లై, పోలీసు అధికారులు అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకుంటున్నా.. మరోవైపు దందా కొనసాగుతుండటం అధికారుల నిఘాపై ప్రశ్నలు లేవనెత్తుతోంది..ఇప్పటికైనా అధికారులు పిడిఎస్ బియ్యంతో అక్రమ దందా చేసే వారిపై నిఘా పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు

**అధికారుల నిఘా ఏ మేరకు?**

పీడీఎస్ బియ్యం కొనుగోలు చేస్తున్న మధ్యవర్తులు ఎవరు? వారి వెనుక ఉన్న వ్యాపారులు ఎవరు? బియ్యం ఎక్కడ నిల్వ చేస్తున్నారు? ఏ మార్గాల్లో జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారు? అనే అంశాలపై సివిల్ సప్లైస్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. పేదలకు చేరాల్సిన రేషన్ బియ్యం అక్రమ వ్యాపారుల చేతుల్లోకి వెళ్లకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి, దందా వెనుక ఉన్న అసలు వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## నాలుగేళ్లుగా మట్టి విగ్రహాలతో పూజలు

**మొదటి పేజీ తరువాయి...**

విశేషం. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా ప్రకృతి పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నామన్నారు.

పీఓపీ విగ్రహాలను చెరువులు, కాల్వలు, ఇతర నీటి వనరుల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యంతో జలచరాలు, పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. నష్టాలను దృష్టిలో ఉంచుకుని మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

భక్తితో పూజిద్దాం.. ప్రకృతిని కాపాడుదామనే సందేశంతో గ్రామస్థులు మట్టి గణపయ్యలను ప్రోత్సహించడం పట్ల పలువురు అభినందిస్తున్నారు.

## సెల్ఫీ వీడియో విత్ మట్టి గణపతి

**మొదటి పేజీ తరువాయి...**



విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సెప్టెంబర్ 14 నుంచి సెప్టెంబర్ 22, 2026 వరకు మట్టి వినాయకుడితో సెల్ఫీ వీడియో తీసి పంపించిన వారికి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 26న లక్కీ డ్రా నిర్వహించనున్నారు. లక్కీ డ్రా బహుమతులు

1వ బహుమతి -- 35,000 నగదు
2వ బహుమతి -- 20,000 నగదు
3వ బహుమతి -- 15,000 నగదు

అదనంగా తదుపరి 10 మంది విజేతలకు ప్రెషర్ కుక్కర్లు బహుమతులుగా అందజేయనున్నారు.

"మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ ఈ వినూత్న కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మిరియాల ప్రీతమ్ పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమం తెలంగాణ బిల్డింగ్ ఫెడరేషన్ సలహాదారుడు మిరియాల రాఘవరావు, శ్రవణ్ లు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా... భక్తిశ్రద్ధలతో పూజిద్దాం

**మొదటి పేజీ తరువాయి...**

రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా మార్గాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు.





**అనుమతులు తప్పనిసరి**

మండపాల ఏర్పాటు, విద్యుత్ కనెక్షన్లు, మైక్‌లు, ఇతర ఏర్పాట్లకు సంబంధించి సంబంధిత శాఖల అనుమతులు తీసుకోవాలని సీపీ సూచించారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా నాణ్యమైన విద్యుత్ వైర్లు, పరికరాలు ఉపయోగించాలని, మండపం వద్ద భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

**డీజేలు, అధిక శబ్దాలకు దూరంగా ఉండాలి**

భక్తి కార్యక్రమాల పేరుతో అధిక శబ్దంతో డీజేలు, సౌండ్ సిస్టమ్‌లు వినియోగించి వృద్ధులు, చిన్నారులు, విద్యార్థులు, అనారోగ్యంతో ఉన్నవారు, పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలిగించరాదని హెచ్చరించారు. అనుమతించిన సమయాల్లో, నిబంధనలకు లోబడి మాత్రమే శబ్ద పరికరాలను వినియోగించాలని స్పష్టం చేశారు.

**మద్యం, అసాంఘిక కార్యకలాపాలకు తావులేదు**

గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం, అసాంఘిక కార్యకలాపాలు, గొడవలకు పాల్పడడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పోలీసులు హెచ్చరించారు. మండపాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

**సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు వద్దు**

మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టేలా, ఇతర వర్గాలను కించపరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు, సందేశాలు ప్రచారం చేయవద్దని పోలీసులు సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మకుండా, వాటిని ఫార్వర్డ్ చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

**నిమజ్జనం సమయంలో అప్రమత్తత**

గణేష్ నిమజ్జనం సమయంలో నిర్వాహకులు, యువత ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. నిమజ్జన ఊరేగింపులో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, పోలీసుల సూచనలకు పూర్తిగా సహకరించాలని తెలిపారు. వాహనాలపై ప్రమాదకరంగా నిలబడి ప్రయాణించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, వేగంగా వాహనాలు నడపడం చేయరాదని హెచ్చరించారు.

నిమజ్జన ప్రదేశంలో ప్రమాదాలు జరగకుండా చిన్నారులను, ఈత రాని వారిని నీటిలోకి వెళ్లనివ్వకూడదని సూచించారు. విగ్రహాల నిమజ్జనం సమయంలో పోలీసు, మున్సిపల్, ఇతర శాఖల సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

**ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో.. బాధ్యతతో**

గణేష్ ఉత్సవాలు ప్రజలందరికీ ఆనందాన్ని కలిగించేలా, ఎలాంటి వివాదాలు, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించాలని ఆర్మూర్ పోలీసులు కోరారు. "భక్తి పేరుతో ఇతరులకు ఇబ్బంది కలిగించడం సరికాదు.. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు.

గణేష్ ఉత్సవాల నిర్వహణలో ప్రజలు, మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించి ఆర్మూర్‌లో ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

**అక్షిత న్యూస్ తరపున**

నిజామాబాద్ జిల్లా సీపీ సాయి చైతన్య, నిజామాబాద్ జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియ**

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12, 13 తేదీల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార దినాల సందర్భంగా, జడ్చర్ల నియోజకవర్గం ఈఆర్ఓ, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ ఆదివారం బాలానగర్ మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రచార దినాల్లో చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, స్వీకరిస్తున్న దరఖాస్తులు, అభ్యంతరాలు, అలాగే నోటీసు విచారణలు, డిస్క్రెపెన్సీలు, మ్యాపింగ్ కాని దరఖాస్తులకు సంబంధించి చేపడుతున్న తదుపరి చర్యలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా పెద్దాయిపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రాలు నంబర్ 82, 83, కేతిరెడ్డిపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రాలు నంబర్ 104, 105లను రెవెన్యూ అదనపు కలెక్టర్ సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న రికార్డులు,





దరఖాస్తులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి, సవరణ ప్రక్రియలో చేపడుతున్న చర్యలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రత్యేకంగా నోటీసు విచారణ డిస్క్రెపెన్సీలు మ్యాపింగ్ కాని దరఖాస్తులు తదితర అంశాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆయా అంశాలను నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

ఓటర్ల నమోదు, మార్పులు-చేర్పులు, తొలగింపులు, చిరునామా తదితర వివరాల సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, నిబంధనల ప్రకారం పారదర్శకంగా విధులు నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రత్యేక ప్రచార దినాల్లో స్వీకరిస్తున్న దరఖాస్తులు, అభ్యంతరాలను నిర్ణీత విధానంలో క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.

అర్హత కలిగిన ఓటర్లందరికీ ఓటు హక్కు కల్పించేలా, ఓటర్ల జాబితాలో నమోదయ్యే ప్రతి వివరాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆమె పేర్కొన్నారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో సంబంధిత ఎంపీడీఓ, సీనియర్ అసిస్టెంట్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పంచాయతీ కార్యదర్శి, బూత్ లెవల్ అధికారులు బూత్ లెవల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



## శాంతియుత వాతావరణంలో
# గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన వేడుకలను కమిషనరేట్ వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ బందోబస్తు చర్యలు చేపట్టినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించిన సందర్భంగా సీపీ పలు కీలక ఆదేశాలు, సూచనలు జారీ చేశారు.

**"ముఖ్యమైన భద్రతా చర్యలు మార్గదర్శకాలు**

"కంట్రోల్ రూమ్, సీసీ నిఘా" పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ ద్వారా ముఖ్య కూడళ్లు, సమస్యాత్మక ప్రాంతాలు, నిమజ్జన మార్గాల్లో సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందని సీపీ తెలిపారు.

"మండపాల వద్ద జాగ్రత్తలు" ప్రతి గణేష్ మండపం వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. వాలంటీర్లు 24 గంటలూ మండపం వద్ద అందుబాటులో ఉంటూ పోలీసులకు సహకరించాలి. మండపాల వద్ద పోలీస్, ఫైర్, విద్యుత్ శాఖల ఎమర్జెన్సీ ఫోన్ నంబర్ల బోర్డులను ప్రదర్శించాలి.

"నిమజ్జన ప్రాంతాల్లో బందోబస్తు" మానకొండూరు, కొత్తపల్లి, చింతకుంట తదితర ప్రధాన నిమజ్జన ఘాట్ల వద్ద పటిష్ట బందోబస్తు, తగినన్ని భారీ క్రేన్లు, నిరంతర విద్యుత్ దీపాలు, ముందస్తుగా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుతున్నామన్నారు.

"ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రూట్ మ్యాప్" విగ్రహాల ఊరేగింపు సాగే మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు రూట్ మ్యాప్‌ను అమలు చేస్తున్నారు. రోడ్లకు అడ్డంకిగా ఉండే విద్యుత్ వైర్లు, చెట్ల కొమ్మలను సంబంధిత శాఖల ద్వారా తొలగించారని తెలిపారు.

అనుమానిత సమాచారం కోసం డయల్ 112 సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు, వదంతులు వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని సీపీ హెచ్చరించారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే తక్షణమే 'డయల్ 100' లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో, చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ విజయవంతం చేయాలని కమిషనర్ గౌష్ ఆలం ప్రజలను, ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు.

# ప్రేమ వివాహం చేసుకున్నాడని యువకుడి ఇల్లు ధ్వంసం..

**ఏడుగురు అరెస్టు, రిమాండ్‌కు తరలింపు**

**గద్వాల డీఎస్పీ మొగిలయ్య**



**గద్వాల అక్షిత న్యూస్:** ప్రేమించి పెళ్లి చేసుకున్నాడన్న కారణంతో యువకుడి ఇంటిని ధ్వంసం చేసిన ఘటనలో ఏడుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు గద్వాల డీఎస్పీ మొగిలయ్య తెలిపారు.

గద్వాల మండలం రేపల్లి గ్రామంలో సెప్టెంబర్ 10.2026 న వివాహం చేసుకున్న యువకుడి ఇంటిని ధ్వంసం చేసిన ఘటనపై గద్వాల రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఈ కేసులో టీ. వీరన్న, పరశురాములు ఏ పరుష, వెంకటేష్ ఏ టీ. వెంకటేష్ నాయుడు, పరశు రాములు, రామాంజనేయులు, గోపాల్, తిమ్మన్న ఏ తిమ్మప్పలను శనివారం సాయంత్రం అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. అనంతరం నిందితులను అలంపూర్ జేఎఫ్‌సీఎం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి న్యాయ రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ మొగిలయ్య తెలిపారు. కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని డి.ఎస్.పి మొగులయ్య వెల్లడించారు.

## ఆదర్శ పాఠశాల వసతి గృహానికి వినాయక విగ్రహాన్ని
# అందించిన పూర్వ విద్యార్థులు



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ లక్కారం గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాల, కళాశాలకు అనుబంధంగా ఉన్న ఆదర్శ వసతి గృహానికి 2023 -25 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు వినాయక చవితి సందర్భంగా తాము చదువుకున్న వసతి గృహాన్ని మరచి పోకుండా ప్రస్తుత విద్యార్థులు బాగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ వినాయక విగ్రహాన్ని బహుమతిగా ఆదివారం వసతి గృహ వార్డెన్ మల్లికకు వారి చేతుల మీదుగా అందజేసి వసతి గృహం పట్ల వారికి ఉన్న అనుబంధాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ మల్లిక పూర్వ విద్యార్థులు కే దీపిక,బి కీర్తి, ఆర్ నవ్య శ్రీ, బి రాజేశ్వరి, వై అఖిల, టి అఖిల, ఆర్ శ్రీహర్షిత,ఏ వర్షిణి, ఏ అంకిత లను అభినందించారు.

# 12వ డివిజన్‌లో తాగునీటి సమస్యకు పరిష్కారం

**15వ ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నిరంతర తాగునీటి సరఫరా అందించడమే లక్ష్యంగా కరీంనగర్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 12వ డివిజన్‌లో 15వ ఆర్థిక సంఘం 30 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న హెచ్ డి పి ఈ పైప్‌లైన్ నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. డివిజన్ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని పైప్‌లైన్ నిర్మాణ పనులను చేపట్టినట్లు తెలిపారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని, తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరా మెరుగుపడేలా హెచ్ డి పి ఈ పైప్‌లైన్ నిర్మాణం చేపట్టడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు, నగర పాలక సంస్థ అధికారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**భక్తులకు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ**

**ప్రకృతిని కాపాడుదాం..**
**మట్టి వినాయకుడిని పూజిద్దాం..**

**మట్టి వినాయకుల వైపు అడుగులు..**
**బీసీ సంఘం పిలుపు..**





**తాండూరు అక్షిత ప్రతినిధి:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించు కొని, బీసీ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలు మట్టి వినాయక విగ్రహాలను వినియోగించేలా అవ గాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తాండూరు పట్టణం లోని సర్దార్ పటేల్ చౌక్, విశాల్ మార్ట్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు, తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్‌తో పాటు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు తమ చేతుల మీదుగా భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. భక్తులు మట్టి విగ్రహాలను స్వీకరించి, పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కందుకూరి రాజ్ కుమార్ మాట్లాడుతూ.. మట్టి వినాయక విగ్రహాల వినియోగం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించ డంతో పాటు చెరువులు, నీటి వనరులు కాలుష్యం కాకుండా కాపాడవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని పూజించి, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని, పిలుపు నిచ్చారు. అనంతరం భక్తులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్...

**గుడిసె గట్టయ్య యాదవ్**



**పెద్దపల్లి, అక్షిత ప్రతినిధి:** మంథని మండలం కన్నాల గ్రామంలో ఈరోజు అలీఫ్ సంస్థ ఆధ్వర్యంలో ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు గత రెండు నెలల క్రితం కన్నాల గ్రామంలోని 30 మంది మహిళ సోదరిమణులకు అలీఫ్ సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. వారికి ఈరోజు గ్రామంలోని శిక్షణ పూర్తి చేసుకున్న మహిళా సోదరీమణులకు సంస్థ జారీ చేసిన సర్టిఫికెట్లు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్.. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మహిళా సోదరీమణులను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలీఫ్ సంస్థ ట్రైనర్ రజిత గ్రామ వార్డు సభ్యులు వంగల కీర్తన కావటి రజిత గ్రామ మహిళలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అవార్డు గ్రహీత పబ్బు దేవేందర్ గౌడ్‌కు ఘన సన్మానం




**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మండలం, లింగోజిగూడెం గ్రామం జడ్.పి.హెచ్.ఎస్ లో పబ్బు దేవేందర్ గౌడ్ ఉపాధ్యాయుడిగా సేవలందిస్తూ ఉస్మానియా యూనివర్సిటీ నుండి “పొలిటికల్ ఆవేర్నెస్ అండ్ పార్టిసిపేషన్ అఫ్ బ్యాక్వర్డ్ క్లాసెస్ ఇన్ తెలంగాణ ఏకే స్టడీ ఆన్ గౌడ కమ్యూనిటీ టాపిక్ మీద డాక్టర్ చెల్లమల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రీసెర్చ్ పూర్తి చేసి డాక్టరేట్ అవార్డు అందుకున్న సందర్భంలో తనతోపాటు చౌటుప్పల్ మండలంలో వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు శంకర్, వెంకటేశం, పరమేశం, బాబు,వేణుగోపాల్, ఇతర మండల ఉపాధ్యాయులు సత్తయ్య, అజయ్, ప్రభాకర్, స్నేహితులు అర్జున్ గౌడ్, జానయ్య లు తమ తోటి ఉపాధ్యాయుడు డాక్టరేట్ అందుకోవడంతో పబ్బు దేవేందర్ గౌడ్ ను అభినందిస్తూ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టరేట్ అవార్డు గ్రహీత పి.దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని కష్టపడి చదువుకోవడం వల్ల తనకు ఈరోజు ఘనమైన గుర్తింపు లభించిందని,సమాజంలోని ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే మంచి గుర్తింపు, జ్ఞానాన్ని పొంది జీవితంలో స్థిరపడడమే కాకుండా,సమాజాన్ని తీర్చిదిద్దడంతో పాటు, దేశ సేవకు కృషి చేయగలరని అన్నారు.

# పాంచజన్య సంకల్ప సభకు పెద్ద ఎత్తున తరలిరండి

**కొత్తకోటలో పాంచజన్య సంకల్ప సభ గోడపత్రికలను విడుదల చేసిన కోస్గి పాంచజన్య సంకల్ప సభ ఇన్చార్జి గొంగళ్ల రంజిత్ కుమార్**




**వనపర్తి అక్షిత ప్రతినిధి :** ఈనెల 20వ తేదీన తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో కోస్గి లో నిర్వహించే పాంచ జన్య సంకల్ప సభను విజయవంతం చేయాలని కొడంగల్ సభ ఇన్చార్జి గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. కొత్తకోట లోని తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయంలో ముఖ్యఅతిథిగా హాజరై టిఆర్ఎస్ పార్టీ దేవరకద్ర ఇంచార్జి దామోదర్ గౌడ్ ఆధ్వర్యంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం,అభివృద్ధి లక్ష్యంగా ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ, నిత్యం ప్రజల కోసం పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న టిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఏ ఆశయం కోసమైతే తెలంగాణ ఉద్యమకారులు పోరాటం చేశారో ఏ అమరవీరులు ఐతే ప్రాణ త్యాగాలు చేసి రాష్ట్రాన్ని సాధించారో ఆ ఆశయ సాధన దిశగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏలిన ప్రభుత్వాలు ఆ దిశగా పనిచేయని నేపథ్యంలో తెలంగాణ ఆత్మను పురుడు పోసుకొని తెలంగాణ ప్రజల ఆశయ సాధన ధ్యేయంగా తెలంగాణ రక్షణ సేన పనిచేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా దామోదర్ గౌడ్ మాట్లాడుతూ పేద వర్గాలకు సామాజిక న్యాయం అందించడమే లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కొడంగల్ కోస్గి లో జరగబోయే పాంచజన్య సంకల్ప సభకు దేవరకద్ర ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ సీనియర్ నాయకులు దాసరి విజయ్ ముదిరాజ్ , కొత్త శ్రీను, బుచ్చిబాబు, వెంకట్రమూర్తి శ్యామ్, నిజాముద్దీన్, నాగేష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుడినే పూజించాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్**



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవా ఆధ్వర్యంలో చౌటుప్పల సుధా పిల్లల ఆసుపత్రి డాక్టర్ అవ్వారు శ్రీనివాస్ ప్రసాద్ సౌజన్యంతో వినాయక చవితి పండుగ సందర్భంగా ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంను ఆదివారంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని తన చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారైన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని, అందువల్ల సహజ సిద్ధమైన మట్టి వినాయక విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు.”మట్టి వినాయక విగ్రహాలను పూజించండి, పర్యావరణాన్ని పరిరక్షించండి “ అనే సందేశంతో గత పది సంవత్సరాలుగా లైన్స్ క్లబ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వందల విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ఉప్పు ఆంజనేయులు, అధ్యక్షులు ఎండి అతహర్ పాషా, ట్రెజరర్ బత్తిని రఘు, గోశిక కరుణాకర్, కాసుల వెంకటేశం, కొసనం రామ్ రెడ్డి, పోలోజు శ్రీనివాస చారి, కటకం ప్రశాంత్, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, చిలువేరు మంగయ్య, వనం రాజు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, అయ్యాడపు ప్రతాపరెడ్డి, సురోజు సత్యనారాయణ చారి, పాల్గొన్నారు.

## ఓపెన్ ఫ్లై ఓవర్‌ను త్వరగా పూర్తి చేయాలి

**సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోషిక కరుణాకర్**



**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** చౌటుప్పల్ సిపిఎం పార్టీ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ హైవే విస్తరణలో భాగంగా మున్సిపల్ మీదుగా వెళ్లే ఫ్లైఓవర్ రోడ్డును త్వరగా పూర్తి చేయాలని ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా గోశిక కరుణాకర్ మాట్లాడుతూ.. హైవే విస్తరణ పనులు ప్రారంభించి గత కొన్ని నెలలు గడుస్తున్న పనులు మాత్రం నత్తనడకన చేయడం వల్ల చౌటుప్పల ప్రజలు,వివిధ మండలాల నుండి వచ్చే వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రోడ్డు దాటే క్రమంలో పాదాచారులు, వృద్ధులు, మహిళలు, విద్యార్థులు ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు. చౌటుప్పల్ పాత ఊరి నుండి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలన్న, విద్యార్థులు ప్రభుత్వ కళాశాలకు వెళ్లాలన్న, ఆదివారం అంగడికి వెళ్లాలన్న, ఇటు వలిగొండ రోడ్డు, అటు లక్కారం గుండా ఐదు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుంది. రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున స్థానిక ఎమ్మెల్యే, ఉమ్మడి జిల్లా మంత్రి చొరవ తీసుకొని రోడ్డు నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు. కనీసం తంగడిపల్లి వద్ద, బస్టాండ్ ఎదురుగా నిర్మించే ఓపన్ ఫ్లై ఓవర్ ని త్వరగా పూర్తిచేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా, ప్రమాదాల నుండి కాపాడగలరని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, బండారు నరసింహా, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, కందగట్ల ఆనంద్, ఉస్కాకుల శ్రీను, పర్ని ధర్మారెడ్డి, ఎండి రేష్మ, చిగురు ఈదయ, మోగుదాల రాములు, చంద్రయ్య, బొడ్డు రాజు, భావనలపల్లి స్వామి పాల్గొన్నారు.

# మార్కెట్‌లో ముందే వినాయక చవితి సందడి

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ లో ఎన్నడూ లేనివిధంగా వినాయకచవితికి ముందు రెండురోజులు సెలువులు వచ్చాయి. దీంతో మార్కెట్లో వినాయక చవితి సందడి ముందే వచ్చేసింది వ్యాపారులు ముందస్తుగానే సన్నద్ధమయ్యారు. రకరకాల ప్రతిమల వినాయక విగ్రహాలు కూడా మార్కట్‌లో తారసపడు తున్నాయి.కరీంనగర్ పట్టణం తో పాటు ముమ్మడి జిల్లాలోని అన్ని గ్రామాల్లో,ప్రధాన విధి కూడళ్లలో పందిర్లు వెలిశాయి. పలు స్వచ్ఛంద సంస్థ ల తో పాటు రాజకీయ నాయకులు మట్టి విగ్రహాలనే వాడాలంటూ అవగాహన కల్పిస్తూ మట్టి వినాయకులను పంపిణి చేస్తున్నారు .ఇదిలా ఉంటె వినాయక పూజ కోసం కావలసిన వస్తువులకు, పూజకు వాడే సామాగ్రికి గిరాకీ ఉండడం తో పాటు ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి . మండపాల అలంకరణ కోసం వాడే ఆర్టి ఫిషల్ పూల మాలలకు గిరాకీ ఎక్కువగానే ఉంది , పట్టణం లోని విద్యానగర్ ,భాగ్యనగర్ , కోర్ట్ ,కమాన్ చౌరస్తా తదితర ప్రాంతం లో వినాయక ప్రతిమలు రోడ్ల పై పెట్టి విక్రయిస్తుండడం తో పాటు మండపం లో నెలకొల్పే విగ్రహాలను కొనుగోలు చేసి ట్రాక్టర్ల లో తీసుకెళ్లడం రోడ్ల పైన ట్రాఫిక్ ఉండడం తో ట్రాఫిక్ పోలీసులు ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నారు . కరీంనగర్ మార్కెట్‌కు అరటి,అపిల్ ఇతర పండ్లను ముందుగానే తీసుకువచ్చారు. పండ్ల రేట్లు కూడా భారీగా ఉన్నాయి..సాధారణంగా ఎప్పుడు జనాలతో రద్దీగా ఉండే కరీంనగర్ టవర్ సర్కిల్ పరిసర ప్రాంతం వినాయక పర్వదినం కావడం తో మరింత రద్దీగా మారింది .ఇటీవల వరలక్ష్మి వ్రతానికి అరటి పళ్లు డజన్ కు 70 నుండి 90 పలకగా ప్రస్తుతం అరటి పళ్ళు అదే ధర పలుకుతుంది శుక్రవారం నుంచి భాద్రపదమాసం (శూన్య మాసం) ప్రవేశించడంతో పెళ్లిళ్లు, గృహ ప్రవేశాలకు పుల్‌స్టాప్ పడింది. శుభకార్యక్రమాలు ఈ మాసంలో ఉండవు. వచ్చే నెల 11 వరకు ఇదే పరిస్థితి ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో వ్యాపారులకు



వినాయక చవితి ఒక్కటే కనిపిస్తున్నది. మార్కెట్లో యాపిల్ ధరలు మాత్రం మండుతున్నాయి.. సిమ్లా రకానికి చెందిన ఈ యాపిల్‌కు మార్కెట్‌లో డిమాండ్ ఉంటుంది. ఈ బాక్సులు అన్నీ ఒకే ధరలో ఉంటాయి. బాక్సుకు 260 నుంచి 300 వరకు కాయలు ఉండేది మాత్రం రూ.3 వేలకు దొరుకుతుంది. బాక్సుకు 100 కాయలు ఉంటే సరాసరిన ఒక్క యాపిల్ హోల్‌సేల్‌గానే రూ.45 ధర పలుకుతుంది. దీన్ని రిటైలర్స్ కొనుగోలు చేసి ఏ ధరకు విక్రయిస్తారో చెప్పనక్కరలేదు. వినాయక చవితి పురస్కరించుకుని ఒక్క యాపిల్ కాయ ఎక్కువగా అమ్మకాలు జరుగుతాయని వ్యాపారులు చెబుతున్నారు. ఎందుకంటే బరువు తక్కువగా ఉండి పాలవెల్లికి కట్టడానికి వీలుగా ఉంటాయి. సామాన్య, మధ్యతరగతి వారు కొనుగోలు చేయడానికి అందుబాటు ధరలో ఉంటాయని చెబుతున్నారు. ఇక కూరగాయలు కూడా దాదాపు అన్ని రకాల కూరగాయలు ఆయా రకాలను బట్టి కిలో కి సుమారు 70 నుండి 100 వరకు పలుకుతున్నాయి ఏదేమైనా గత యేడు తో పోల్చుకుంటే ఈ సారి వినాయక పండుగకు మార్కెట్లలో రద్దీ ఎక్కువగానే ఉందని స్థానిక ప్రజలు అంటున్నారు .

# పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా మట్టి గణపతుల పంపిణీ

## మేయర్ క్యాంప్ కార్యాలయంలో విగ్రహాలు పంపిణీ చేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్





**కరీంనగర్ అక్షిత బ్యూరో:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నగరంలోని 2వ డివిజన్ తీగలగుట్టపల్లిలోని మేయర్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొని భక్తులకు మట్టి గణపతి విగ్రహాలను అందజేశారు. అదేవిధంగా 22వ, 50వ డివిజన్ల పరిధిలోని చైతన్యపురి కాలనీలో, 14వ డివిజన్ చింతకుంటలో నిర్వహించిన ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాల్లోనూ మేయర్ పాల్గొని ప్రజలకు విగ్రహాలను అందజేశారు.

ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు. మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులు కాలుష్యానికి గురికాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు.

రసాయనాలు, ఇతర హానికర పదార్థాలతో తయారు చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల ప్రజలు పర్యావరణానికి హాని కలిగించని మట్టి గణపతులనే వినియోగించాలని సూచించారు.

“పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. మట్టి గణపతుల ప్రతిష్టాపనతో పచ్చని కరీంనగర్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి” అని మేయర్ పిలుపునిచ్చారు.

నగరంలోని అన్ని డివిజన్లలో మట్టి గణపతి విగ్రహాలను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని మేయర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పర్యావరణహితమైన వినాయక చవితిని జరుపుకోవాలని కోరారు.కరీంనగర్‌ను పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన నగరంగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, పండుగలను సంప్రదాయబద్ధంగా జరుపుకుంటూనే ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని మేయర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోయినపల్లి ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి, గడ్డి ప్రదీప్, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# కేబుల్ వైర్ చోరీ కేసును ఛేదించిన ఎస్ఐ శేఖర్

## పాత నేరస్తుడు పిల్లి మణికంఠ అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు




**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:** ముదిమాణిక్యం గ్రామానికి చెందిన రైతు గువ్వల రామయ్య వ్యవ సాయ భూమిలో జరిగిన 100 మీటర్ల కేబుల్ వైర్ చోరీ కేసును అడవిదేవులపల్లి పోలీసులు వేగంగా ఛేదించారు.సెప్టెంబర్ 10న బాధిత రైతు ఫిర్యాదు మేరకు ఎస్ఐ శేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు చేపట్టిన పోలీసులు,పాత నేరస్తుడు పిల్లి మణికంఠను సెప్టెంబర్ 13న అరెస్ట్ చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.ఎస్ఐ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం,నిందితుడు 2024లో ఇదే తరహా కేబుల్ వైర్ దొంగతనం కేసులో జైలు శిక్ష అనుభవించినప్పటికీ తన నేరపూరిత పద్ధతిని మార్చుకోకుండా మళ్లీ చోరీలకు పాల్పడ్డాడు.మండల పరిధిలో రైతుల మోటార్ వైర్లు,కేబుల్ వైర్ల దొంగతనాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకొని జైలుకు పంపిస్తామని ఎస్ఐ శేఖర్ హెచ్చరించారు.

# తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు: సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**నడిగూడెం, అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీలకు స్వయం ప్రతిపత్తి కల్పించే విధంగా శాసనసభలో బిల్లు ఆమోదించడం పట్ల తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రజా ప్రభుత్వానికి నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో బిల్లును ఆమోదింపజేసి గ్రామపంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛను కల్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకొని బిల్లును ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మాత్యులు సీతక్కకు,బిల్లు ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి మండలి సభ్యులకు, శాసనసభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా గ్రామాలను అభివృద్ధి చేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.బిల్లు ఆమోదం పొందటం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగేందుకు దోహదపడుతుందన్నారు.రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు..

# కాశ గుడిసెల కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీ ఎన్నిక



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** చేర్యాల మండలం కాశ గుడిసెల గ్రామంలో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, ఆదివారం చేర్యాల మండల అధ్యక్షులు మంజ మల్లేశం ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా షేక్ షరీఫ్, ఉపాధ్యక్షులు షేక్ ఎక్ర మద్దీన్, ప్రధాన కార్యదర్శులు షేక్ హజరత్, కమల్, క్యాషియర్ షరీఫ్, షేక్ బాబా, యూత్ అధ్యక్షులు షేక్ మదర్, ఉపాధ్యక్షులు అజ్జు, సోషల్ మీడియా అధ్యక్షులు ఇబ్రాహీం, అన్వర్, అలీ, నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు, మాజీ సర్పంచ్ షేక్ సమీర్,మండల ప్రధాన కార్యదర్శి శవల్ల రాజయ్య, మండల కార్యదర్శిలు తాటి కొండ సదానందం, కోహినేనీ నరసయ్య ఎండి ఖాళీం పాషా, పోరండ్ల వెంకటేష్, కరెడ్ల చింటు, తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY

# మట్టి గణపతులనే పూజిద్దాం

## పర్యావరణాన్ని పరిరక్షుకుందాం



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** పర్యావరణాన్ని కాపాడాలి మట్టి గణపతులనే పూజిద్దామని పర్యావరణ ప్రియులు, అధికారులు, సామాజిక సంస్థలు ప్రచారం చేస్తున్న అత్యధికులు మాత్రం 500 నుండి 60,000 రూపాయల వరకు వెచ్చించి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణనాధులనే కోనేస్తున్నారు. ఈ నెల 14వినాయక చతుర్థి నవరాత్రులు ప్రారంభం కానుండగా మిర్యాలగూడ పట్టణంలో నెల క్రితమే గణపతి విగ్రహాల విక్రయాలు ప్రారంభించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి హౌసింగ్ బోర్డు కాలనీ, ఈదులగూడెం వరకు మిర్యాలగూడ-కోదాడ రోడ్డు, స్థానిక విఘ్నేశ్వరాలయం నుండి వెంట చిన్న, మోస్తరు, పెద్ద విగ్రహాలు విక్రయానికి దర్శనమిస్తున్నాయి. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మునిసిపల్ అధికారులు ఉచితంగా మట్టి వినాయకుల విగ్రహాలు సుమారు 4,000 వరకు మునిసిపల్ కార్యాలయంలో పంపిణి చేశారు. వాటి కోసం ప్రజలు భారీగా మున్సిపాలిటీకి తరలి వచ్చారు.

# మట్టి గణపతుల పంపిణి

## ప్రకృతిని కాపాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### యూత్ కాంగ్రెస్ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణను ప్రోత్స హించాలనే సంకల్పంతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టి గణపతులను పంపిణీ చేశా రు. పర్యావరణ హితమైన మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి, పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితం కాకుండా, ప్రకృతికి హాని కలగకుండా మట్టి గణపతులను పూజించాలని ఎమ్మెల్యే సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా మరాఠీ సంతోష్



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్న మరాఠీ సంతోష్ సార్ ను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అంకితభావంతో పనిచేస్తూ, విద్యార్థుల పట్ల సేవాభావంతో నిరంతరం కృషి చేస్తున్న సంతోష్ సార్‌కు ఈ అవార్డు దక్కడం ఎంతో గర్వకారణమని, ఉపాధ్యాయ వృత్తికి నిబద్ధతతో పనిచేస్తూ విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు చేస్తున్న కృషికి ఈ పురస్కారం నిదర్శనమని అన్నారు. అనంతరం మరటీ సంతోష్ సార్ ను ఘనంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

# గణేష్ మండపాల నిర్వాహకులకు సూచనలు

### జిల్లా ఎస్పీ టి శ్రీనివాస్ రావు



**గద్వాల / అక్షిత ప్రతినిధి:** జిల్లాలోని గణేష్ మండప నిర్వహకులు గణనాథుని ప్రతిష్ట మొదలుకుని నిమజ్జనం వరకు ప్రశాంత వాతావరణంలో గణనాథుని సేవలను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు నిర్వాహకులకు సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.... గణేష్ మండపాలను ఎవరికి, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారికి సమాచారం ఇవ్వవలెను. ప్రతి మండపము యొక్క పూర్తి డీటెయిల్స్ ఈ క్రింద ఉన్న లింకు హెచ్ టి టి పి ఎస్/పోలీస్ పోర్టల్/టీఎస్ పోలీస్. గవర్నమెంట్ ఇన్ లో తప్పనిసరిగా నమోదు పరచాలి.

గణేష్ మండళ్ల వద్ద సందర్శించే మహిళలపై, యువతులపైలి ఈవ్ టీజింగ్‌లిలి జరుగకుండా చూడవలెను. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌండ్ సిస్టమ్‌ను వినియోగించాలి. ముఖ్యంగా గుండె జబ్బులు, బీపీతో బాధపడుతున్న వారు, వృద్ధులు, చిన్నపిల్లలు మరియు చదువుకునే విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సౌండ్ స్థాయి (12) డెసిబెల్స్ దాటకుండా చూసుకోవాలి.

రాత్రి 10.00 గంటల తర్వాత లౌడ్ స్పీకర్లు వాడకూడదు. సుప్రీంకోర్టు నిబంధనలను పాటించాలి, ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. డి.జే లు పూర్తిగా నిషేదం. మైక్ పర్మీషన్ కోసం సంబంధిత ఎస్డిపిఓని సంప్రదించి తప్పని సరిగా పర్మిషన్ తీసుకోవాలి.

విధ్యుత్ సరఫరా ఆగకుండా వీధి దీపాలు వెలిగేటట్లు చూడవలెను. షార్టు సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును మాత్రమే ఉపయోగించాలి. ప్రజలకు అసౌకర్యం కలుగజేసే, ఎటువంటి చిన్న సమాచారాన్ని అయిన మీ దగ్గరలోని పోలీసులకు తెలుపండి. లేదా దయల్ 112 కు ఫోన్ చేయగలరు లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్: 8712670306 కు తెలియజేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ప్రతి గణేష్ మండపంలో ఉదయం- రాత్రి కనీసం 2 నుండి 3 మంది కమిటీ సభ్యులు ఉండాలి. పోలీసులు చెకింగ్ కు వచ్చినప్పుడు కనిపించాలి. అసాంఘిక చర్యలు జరగకుండా చూడాలి. ప్రతి గణేష్ మండలి దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి. పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.

అపరిచిత " వ్యక్తుల గూర్చి సమాచారం తెలియజేయాలి. మీ దగ్గరలో ఎవ్వరయిన అనుమానస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచూలు వదిలినట్లయితే వాటిని తాకరాదు. అట్టి సమాచారం దగ్గరలోని పోలీస్ అధికారులకు తెలుపండి. గణేష్ మండలి మొక్క పూర్తి వివరములు నిమజ్జనం కొరకు ఏ రోజు,ఎక్కడికి,ఏ మార్గం ద్వారా తీసుకు వెళ్తారనే సమాచారం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలుపండి. గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయవలెను . గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే వేదిక చాలా బలంగా ఉండేటట్లు చూసుకోవాలి. మేకలు, కోతులు, కుక్కలు ఇతర జంతువులు రాకుండా తగు జాగ్రత్తలు తీసికోవాలి.

గణేష్ మండలి వద్ద పూజా కార్యాక్రమంలో " క్యూ " పద్దతి పాటించాలి. "బారికేడ్లను " విధిగా ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా లైటింగ్ సౌకర్యం కోసం మంచి నాణ్యత గల వైరు తో ప్లాస్టిక్ పి.వి.సి పైప్ ద్వారా లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలి. పూర్తి సురక్షితమైన కవరుతో ఉన్న ఫ్లడ్ లైట్స్ మాత్రమే ఉపయోగించుకోవాలి

గణేష్ మండపాల వద్ద ఏప్పుడైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు, రెండు బకెట్ల ఇసుక ఏర్పాటు చేసుకోవాలి, మరియు "ఫైర్ బాల్స్" సమకూర్చుకోవాలి యువకులు కోపతాపాలకు వెళ్లకుండా" సంయమనం" పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి. ఎటువంటి " రూమర్స్" (పుకార్ల) ను నమ్మరాదు.

ప్రజలకు అసౌకర్యం కలుగ కుండా నిరంతర పోలీస్ నిఘా ఏర్పాటు చేయబడింది. సంబంధిత నిర్వాహకులు అవసరం నిమిత్తం ఉపయోగించుట కొరకు మీ దగ్గరలోని పోలీస్ సిబ్బంది ఫోన్ నెంబర్లను వ్రాసి పెట్టు కోనగలరు. వీలైనంతవరకు మట్టి తో చేసిన, తక్కువ ఎత్తు గల గ24) నిర్వాహకులు మండపాల దగ్గర వచ్చే భక్తులను "క్యూ"లో నిలబెట్టవలెను. వారి వాహనాలను పద్ధతి ప్రకారంగా పార్కింగ్ చేయించవలెను.

గణేష్ భక్తులు, నిర్వాహకులు మద్యపానానికి దూరంగ ఉండవలెను. గణేష్ మండపాల వద్ద" పేకాట" ఇతర జూదములు ఆడరాదు. నిమజ్జనం రోజు పోలీసు వారు జారీ చేసిన నియమ నిబంధనలు పాటిస్తూ విగ్రహాన్ని (రథంను ) "క్యూ" లో ఉండే విధంగా చర్యలు తీసుకోగలరు.

ప్రతి రథానికి లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలి. నిమజ్జనం రోజు వీలయినంత వరకు చిన్న పిల్లలు ఉండకుండా చూసుకోవాలి.

ఎక్కువ జనసమూహం ఉన్నప్పుడు దొంగతనాలకు ఆస్కారము ఎక్కువగా ఉంటుంది. కాబట్టి చిల్లర దొంగల పై జాగ్రత్త వహించాలి, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

నిమజ్జనం రోజు భజన కార్యక్రమం చేసేవారు సంబంధిత దాన్ని అనుకరిస్తూ భక్తి భావంతో మెలుగవలెను. నిమజ్జనం రోజు వారి అనుకూలంగా చెఱువులలో / కాలువలలో / జూరాల పరివాహక ప్రాంతాల్లో / నదిఅగ్రహారం/ జమ్మిచేడు/ బీచుపల్లి మొదలగు చోట్ల జగ్రత్తగా నిమజ్జనం చేయాలి. ప్రత్యేకంగా ఈత వచ్చిన వారు ఉండవలెను. పోలీస్ వారి సూచనల మేరకు నిమజ్జనం చేయవలను.

నిమజ్జనం రోజు కొన్ని ప్రాంతాలలో చిన్న పిల్లలు వెల్లడం జరుగుతుంది. అలా కాకుండా ప్రతీ గణేష్ ని నిమజ్జనం చేసే రోజు తప్పక పెద్దవాళ్లు ఉండవలెను. ప్రతీ ఒక్కరు జాగ్రత్తగా, క్షేమముగా తిరిగి ఇంటికి చేరుకోవలెను.

కొన్ని మారుమూల గ్రామాలలోని ప్రజలు గ్రామ శివారులో గల చెఱువులో లేదా నీటి కుంటాలలో గణేష్ నిమజ్జనం చేయాడానికి ప్రయత్నిస్తారు. అటువంటి వాటిలో గతంలోనే జెసిబి ద్వారా పెద్ద పెద్దగా మట్టి తీసివేయడం వలన అక్కడ నీరు ఎక్కువగా నిల్వ ఉన్నా కాని కొద్దీగా ఉన్నట్లు కనబడును. కావున ఇటువంటి ప్రదేశాలలో సంబందిత పెద్ద వారు సరియైన జాగ్రత్తలు తీసుకోవాలి.

**అవసరానుకూలంగా సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

వినాయక విగ్రహం తీసుకొని వచ్చే రోడ్డులో కానీ వినాయక విగ్రహం తీసుకొని వెళ్లే రూటులో కానీ ఎంత ఎత్తు గలదో అట్టి దారి పొడవున ముందుగానే చూసుకోవాలి. ఎక్కడ ఎలాంటి ప్రమాదము జరగకుండా ముందుగానే అన్ని రకాల జాగ్రత్తలు పాటించవలెను.

ప్రజలు పోలీసులకు ఎల్లప్పుడు సహకరించవలెనని జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు గణేష్ మండప నిర్వహకులకు సూచించారు.

# ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

**చేర్యాల అక్షిత ప్రతినిధి:** వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చేర్యాల పట్టణంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, సంఘం సూచనల మేరకు జిల్లా యువజన కోశాధికారి చిట్టా నాగరాజు, రాష్ట్ర యువజన సంఘం కార్యవర్గ సభ్యుడు వరగంటి శ్రీకాంత్ భక్తులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు




కలుషితమవుతాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని పిలుపునిచ్చారు. మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా సంప్రదాయాన్ని కాపాడటంతో పాటు ప్రకృతిని పరిరక్షించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తడక లింగమూర్తి,చేర్యాల మండల అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్, పట్టణ అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, కార్యదర్శి ఉప్పల నాగరాజు, కోశాధికారి తేరాల శ్రీనివాస్, సంఘ సభ్యులు తోడుపునూరి జగదీశ్వర్, మంచాల నారాయణ,తేరాల ఆంజనేయులు, చిగులపల్లి శ్రీనివాస్, నరసయ్య, శ్రీనివాస్, వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న గొల్లపల్లి బైపాస్ క్రాస్‌రోడ్డు..

**రానున్న గణపతి ఉత్సవాల నేపథ్యంలో మొరంతో తాత్కాలిక మరమ్మత్తులు..**

**గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు..**

**బురదమయంగా మారిన రహదారి..**

**వాహనదారులకు తప్పని తిప్పలు...**

**గణేష్ విగ్రహాల తరలింపులో కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్న భక్తులు...**



**జగిత్యాల అక్షిత ప్రతినిధి- సెప్టెంబర్ 13:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి బైపాస్ క్రాస్‌రోడ్డు వద్ద రహదారి పరిస్థితి అధ్వానంగా మారింది. భవాని బార్ సమీపంలోని రోడ్డుపై గత కొన్ని నెలలుగా గుంతలు ఏర్పడి వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. అధికారులు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టినప్పటికీ, ఇటీవల కురుస్తున్న వర్షాలకు రహదారి పూర్తిగా దెబ్బతింది.

రోడ్డంతా గుంతలమయంగా మారడంతో నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే వేలాది వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గొల్లపల్లి, పెద్దపల్లి వైపు వెళ్లే వాహనాలతో పాటు ధర్మపురి, మంచిర్యాల వైపు వెళ్లేవారు, జగిత్యాల పట్టణంలోకి వచ్చే వాహనాలు కూడా ఇదే ప్రధాన చౌరస్తాను వినియోగిస్తుంటాయి.

అదేవిధంగా ఈ రహదారి వెంట పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు ఉండటంతో రోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు.

**ఎర్రమట్టితో గుంతలు పూడ్చినా.. మళ్లీ బురదమయం**

ఈ నెల 14వ తేదీ నుంచి గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు జగిత్యాల మున్సిపల్ అధికారులు ఎర్రమట్టి పోశారు. అయితే ఆ తర్వాత మళ్లీ వర్షం కురవడంతో ఎర్రమట్టి పూర్తిగా బురదగా మారి రహదారి మరింత ప్రమాదకరంగా తయారైంది.



బురద కారణంగా వాహనాలు పట్టు తప్పే ప్రమాదం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గణపతి విగ్రహాలను తీసుకువచ్చే వాహనాలు, భారీ వాహనాలు ఈ మార్గంలో ప్రయాణించే సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

గుంతలతో ఇబ్బంది ఉన్నప్పటికీ కనీసం వాహనాలు రహదారిపై నియంత్రణలో నడిచే అవకాశం ఉండేదని, ప్రస్తుతం ఎర్రమట్టి బురదగా మారడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారిందని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

గణపతి ఉత్సవాల సందర్భంగా ఈ మార్గంలో వాహనాల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు స్పందించి గుంతలను శాశ్వతంగా పూడ్చి, రహదారిని పూర్తిస్థాయిలో మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా ఉత్సవాలు ప్రారంభమయ్యేలోపు రహదారిపై బురద సమస్యను తొలగించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# మట్టి వినాయక విగ్రహాల పంపిణీ..

**మియాపూర్ అక్షిత ప్రతినిధి:** మియాపూర్ డివిజన్ పరిధిలోని జనప్రియ వెస్ట్ సిటీలో , ఆర్ బి ఆర్ కాంప్లెక్స్, వీడియాకాలని, ఆనంద నిలయం, ఎస్ ఆర్ ఎస్టేట్స్, ప్రగతి ఎన్క్లేవ్, దోవ కాలని, మాతృశ్రీనగర్ లలో ఘనంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేశారు.

"పర్యావరణాన్ని పరిరక్షణ, మట్టి వినాయక ప్రతిమల పూజ అనే నినాదంతో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారి సతీమణి దోనేపూడి రమాదేవి లు వారి మిత్రబృందం ఆధ్వర్యంలో నిర్వహించారు.

పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, పర్యావరణహిత వినాయక చవితి వేడుకలను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మియాపూర్-మక్త మహబూబ్‌పేట్ , మాతృశ్రీ నగర్ డివిజన్ ల పరిధిలోని వివిధ కాలనీ లలో మట్టి



వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారి సతీమణి దోనేపూడి రమాదేవి, ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు , వెస్ట్ సిటీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సందీప్ రెడ్డి , గోవర్ధన్ , ప్రసాద్, మరియు వివిధ కాలని సభ్యులతో, వెంకట్రావు , రావిళ్ల శ్రీను, ఇతర స్థానిక నాయకులతో కలిసి కాలనీ వాసులకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు మరియు స్థానిక నాయకులు భాష, సురేందర్, పరమేశ్వర రావు, శ్రీనివాస్, ప్రసాద్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ప్రసాద్, దొప్ప లపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, రాజేష్, వరుణ్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), మూర్తి,పవన్, అభిజిత్, రాము, యశ్వంత్, నాని తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక నాయకులు, యువత, మహిళలు, కాలనీ వాసులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రైతులకు స్ప్రింక్లర్ పైపులు పంపిణీ

**స్పింక్లర్ పైపులను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి**

**గ్రామ సర్పంచ్ సుమతి మైపాల్ రెడ్డి**



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** స్పింక్లర్ పైపులను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ సుమతమ్మ మైపాల్ రెడ్డి సూచించారు. ఆదివారం లింగాల మండల పరిధిలోని వల్లభాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో మానాజీ పేట గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో స్పిక్ లర్స్ పైపులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి రోజుల్లో నీటి నిర్వహణ అనేది రైతులకు చాలా కీలకం తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సమర్థవంతంగా సాగు చేయవచ్చు,నీరు వృథా కాకుండా మొక్కలకు నేరుగా అందుతుంది.విద్యుత్ మరియు శ్రమ ఆదా అవుతాయి, పంట దిగుబడి కూడా పెరుగుతుంది. అందజేసిన స్పింక్లర్ పైపులను రైతులందరూ సద్వినియోగం చేసుకుని, మంచి దిగుబడులు సాధించాలని కోరుకుంటున్నాను. మన ఊరి రైతాంగం ఎప్పుడూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ స్వామి, మాజీ సిగిల్ విండో డైరెక్టర్ భగవంతు. కేశవులు .బాలస్వామి. లింగస్వామి .స్థానిక నాయకులు తదితరులు. పాల్గొన్నారు.

## మట్టి వినాయకుని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం

**దేవరయాంజాల్‌లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ**



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శామీర్ పేట్ డివిజన్ పరిధి దేవరయాంజాల్ లోని శ్రీ సీతారామ స్వామి దేవస్థానం వద్ద మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల నిమజ్జనం సమయంలో నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించే సంప్రదాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, శ్రీ సీతారామ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్లు దాసరి గోపాల్ రెడ్డి, పేండం లక్ష్మినారాయణ, బీజేపీ నాయకులు పట్నం నర్సింహారెడ్డి, దుర్గం ప్రకాశ్ గౌడ్, దేవరయాంజాల్ సూపర్‌వైజర్లు ఆనంద్, రజిని తదితరులు పాల్గొన్నారు.

# ఆశలు వదులుకున్న ప్రాణానికి డాక్టర్ జగదీశ్ మద్దిరెడ్డి ఊపిరి!

## సోమాజిగూడ యశోద ఆస్పత్రి అరుదైన ఘనత

### 6 నెలల్లో 4 సర్జరీలు... అయినా తగ్గని పేస్‌మేకర్ ఇన్ఫెక్షన్




**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** పేస్‌మేకర్ అమర్చించుకున్న ఓ రోగికి అనంతరం తీవ్రమైన ఇన్ఫెక్షన్ ఏర్పడింది. సమస్యను అదుపు చేసేందుకు ఆరు నెలల వ్యవధిలో దాదాపు నాలుగు సార్లు శస్త్రచికిత్సలు చేయించుకున్నప్పటికీ, ఇన్ఫెక్షన్ మళ్లీ మళ్లీ రావడంతో రోగి, కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చివరకు యశోద హాస్పిటల్స్, సోమాజిగూడలో డా. జగదీశ్ మదిరెడ్డిను సంప్రదించారు. గత చికిత్సలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం సమస్యకు అసలు కారణాన్ని గుర్తించి, ప్రత్యేక ప్రణాళికతో సరిదిద్దే చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఆ చికిత్స అనంతరం రెండేళ్లుగా ఇన్ఫెక్షన్ ఒక్కసారి కూడా తిరిగి రాలేదు. ప్రస్తుతం రోగి పూర్తిగా కోలుకొని సాధారణ జీవితం గడుపుతున్నారు. ఈ సందర్భంగా డా. జగదీశ్ మాట్లాడుతూ,

"పేస్‌మేకర్ అమరిక సాధారణంగా జరిగే ప్రక్రియ అయినప్పటికీ, ఇన్ఫెక్షన్ వస్తే అది క్లిష్ట సమస్యగా మారవచ్చు. సరైన ప్రణాళిక, ఇన్ఫెక్షన్ నియంత్రణ, ఖచ్చితమైన చికిత్సా విధానం అత్యంత కీలకం. చిన్నగా కనిపించే ప్రక్రియలో కూడా మొదటి నుంచే సరైన నిర్ణయం, సరైన అమలు ఎంతో ముఖ్యం" అని తెలిపారు. అదేవిధంగా ప్రతి నెల రెండవ ఆదివారము మరియు నాలుగవ ఆదివారము డాక్టర్ జగదీశ్ మాడిరెడ్డి పుల్లారెడ్డి హాస్పిటల్కి ఓపీడీ కోసం వస్తున్నట్టు తెలపడం జరిగింది. ఈ మీడియా సమావేశంలో పుల్లారెడ్డి హాస్పిటల్ మేనేజర్ సాయిబాబా మరియు యశోదా హాస్పిటల్ యాజమాన్యం మేనేజర్ ఉమేశ్ పాల్గొనడం జరిగింది

# మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సాయం



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** ఇటీవల మృతి చెందిన అలియాబాద్ మున్సిపాలిటీకి చెందిన వేల్పుల భూషణం కుటుంబానికి అలియాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు తోట లక్ష్మణ్ ఆధ్వర్యంలో శామీర్ పేట్ మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ సమక్షంలో 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్నూరు కాపులు ఏలాంటి ఆపదలో ఉన్న వారికి అండగా ఉండి మున్నూరు కాపు సంఘం సభ్యులు ముందుకు వచ్చి ఆదుకుంటామని తెలిపారు. బాధిత కుటుంబీకులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు వైల ఎల్లయ్య, వైల నర్సింగరావు, కరుణాకర్, శ్రీనివాస్, రాజేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని కృపతో ప్రతి ఒక్కరి జీవితా ల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, పరస్పర సహకారం, ఐకమత్యంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ కోరారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలు, నిర్వాహకులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి, పర్యావరణహిత నిమజ్జనానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. విద్యుత్, అగ్నిప్రమాదాలు, ఇతర అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాలను అధికారుల సూచనల మేరకు నిర్దేశిత ప్రదేశాల్లోనే సురక్షితంగా నిర్వహించాలని, ప్రజలు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# శివ సేన ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** శివ సేన ఆటో యూనియన్ కమిటీని బి ఆర్ టి యు ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగిందని బి ఆర్ టి యు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా సంబు ప్రభాకర్ కమిటీ వివరాలను వెల్లడించారు. శివ సేన ఆటో యూనియన్ మేడ్చల్ ప్రెసిడెంట్ గా సత్యనారాయణ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ గా రాజు, బి ఆర్ టి యు ఆటో యూనియన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మహేష్ లను ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు ఆటో యూనియన్ కాప్రా విభాగం అధ్యక్షుడు కర్నె రామాంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి ఎం. డి. అహ్మద్, మేడ్చల్ అధ్యక్షుడు పాలపల్లి రమేష్, శ్రీధర్, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

# మై రాముడు ఆధ్వర్యంలో రేపల్లె గ్రామాన్ని సందర్శించిన.. ఇటిక్యాల మండల మాదిగ సోదరులు



**గద్వాల అక్షిత న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం రేపల్లె గ్రామంలో మాదిగ కులానికి చెందిన రంగముని ఇంటిని అదే గ్రామానికి చెందిన బోయ వాల్మీకి కులస్తులు కూల్చి వేసిన ఘటనలో ఆకే పోగు మై రాముడు ( ఎక్స్ ఆర్మీ) ఆధ్వర్యంలో మండల మాదిగ సోదరులు కూలగొట్టిన ఇంటిని పరిశీలించి రేపల్లె గ్రామ మాదిగలకు ధైర్యాన్నిస్తూ రేపల్లె గ్రామాన్ని సందర్శించి మాదిగలకు ధైర్యాన్ని ఇచ్చారు.

ఇకమీదట రేపల్లె గ్రామంలో మాదిగల పై ఇతర కులాల వాళ్ళు ఏ కులమైనా ఏ జాతి అయిన చర్య తీసుకుంటే దానికి ప్రతి చర్య ఉంటుందని హెచ్చరిక జారీ చేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, ప్రసంగి బుచ్చన్న దైవన్న బుడ్డరాజు శ్యామ్ సన్ మహేష్ సామేలు డిష్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

## జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్




**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్మల్ జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో సోదరభావంతో జరుపుకోవాలని ఎస్పీ సూచించారు. ఉత్సవ కమిటీలు, భక్తులు పోలీసు శాఖ సూచనలు, నిబంధనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. యువత క్రమశిక్షణతో వ్యవహరిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు.

ప్రజల శాంతి, భద్రతల పరిరక్షణకు నిర్మల్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్ తెలిపారు.